Politikos
Media++ For the people

# వాలంటీర్ మార్గదర్శిని



# విషయసూచిక

**పరిచయం**

**చేరిక, విషయబోధన:** వాలంటీర్లు పొలిటికోస్ పరివార్ లో చేరడానికి రిజిస్ట్రేషన్, పరిశీలన, విషయబోధన ఉపకరణాలు ఇవ్వటం వంటి స్పష్టమైన ప్రక్రియలను దశలవారీగా అందించడం

**కార్యకలాపాల మార్గదర్శకాలు, ఆదాయ అవకాశాలు:** వాలంటీర్లు చేయదగిన వివిధ రకాల కార్యకలాపాలను వివరించడం. ఉత్తమ కార్యచరణ పద్ధతులు, ప్రతి కార్యకలాపానికి అవసరమయిన కాలక్రమణిక, ఏవైనా నిర్దిష్ట అవసరాలు కూడా తెలపడం.

**సమాచారాన్ని ఇచ్చి పుచ్చుకునే పద్ధతులు:** వాలంటీర్లు తోటి సభ్యులతో సంబంధంలో ఉండడానికి, వార్తలు, సంఘటనలు, పరిణామాల గురించి ఎప్పటికప్పుడు తెలుసుకోవాటానికి, ఇ-మెయిల్, చాట్ గ్రూప్‌లు, ఫోరమ్‌లు వంటి సమాచారాన్ని ఇచ్చి పుచ్చుకునే వేదికల జాబితాను తయారు చేయడం.

**పనుల అప్పగింత:** వాలంటీర్లకు పనులు ఎలా కేటాయించాలి? వారు పనులు ఎలా ఎంపిక చేసుకోవాలి,? సహాయాన్ని ఎలా అభ్యర్థించాలి, ఇతరులతో కలిసి ఎలా పని చేయాలో వివరించండం.

**రిపోర్టింగ్, ఫీడ్‌బ్యాక్:** పూర్తయిన కార్యకలాపాలపై వాలంటీర్లు రిపోర్టింగ్ ఎలా చేయాలి? తమ అనుభవం లేదా తాము ఎదుర్కొన్న సమస్యలపై ఫీడ్‌బ్యాక్ (అభిప్రాయం) ఎలా తెలపాలో వివరించండం

**సహాయం, వనరులు:** వాలంటీర్లు తమ పనుల నిర్వహణకు, సదరు మార్గదర్శకత్వం కోసం సంప్రదించాల్సిన సమాచారాన్ని, వనరుల లింక్‌లను, పనులు చేయడానికి ఉపయోగపడే టెంప్లేట్‌లు లేదా ఇతర సాధనాలను అందించండం.

**సంఘంతో మమేకం:** స్థానిక ప్రజలతో, జనసమూహాలతో నిరంతరం మమేకం కావడం, ప్రయత్నాల (పనుల) ప్రభావాన్ని మెరుగుపరచడానికి వారితో సంబంధాలను నిర్మించడం వాలంటీర్‌కు ఎంత ముఖ్యమో గట్టిగా చెప్పడం.

**తరచుగా అడిగే ప్రశ్నలు:** వాలంటీర్లు ఎదుర్కొనే సాధారణ సమస్యలు, తలెత్తే సవాళ్లను పరిష్కరించడానికి తరచుగా తలెత్తే ప్రశ్నలు, సమాధానాలతో కూడిన విభాగాన్ని చేర్చడం. ఎప్పటికప్పుడు దాన్ని ఆధునికీకరించడం

**ప్రవర్తనా నియమావళి:** సంఘంలో సానుకూల, గౌరవప్రదమైన వాతావరణం ఏర్పడటానికి వాలంటీర్ల నుంచి ఆశించే ప్రవర్తన నైతిక ప్రమాణాలను నిర్వచించడం. వాటితో ఒక పత్రం రూపొందించండం.

**అభిప్రాయాల పరిగణన వ్యవస్థ:** వాలంటీర్ పనితీరు మెరుగుపరచడం, మార్గదర్శకాల కోసం వారికి అవసరమయ్యే సలహాలు, సూచనలు ఇవ్వడానికి ఒక వ్యవస్థను ఏర్పాటు చేయడం

## పరిచయం

పొలిటికోస్ వాలంటీర్లు అంటే... వారి గ్రామమో, మండలమో జిల్లానో లేదా నగరంలోనో సానుకూల మార్పును తీసుకురావాలనే ఒక లక్ష్యంతో అంకితభావంగల సంఘంలో చేరే వ్యక్తులు. ఈ వాలంటీర్లకు తమ సంఘాలలో మార్పు తెచ్చే శక్తి ఉంటుంది. జనసమూహాలకు సేవ చేస్తూనే ఆదాయాన్ని పొందే అవకాశం కూడా వారికి ఉంటుంది.

మంచి భవిష్యత్తును సృష్టించాలనే బలమయిన ఆసక్తి వారిని ముందుకు నడిపిస్తుంది. నాయకత్వ సామర్థ్యం మెరుగుపరచుకోవడానికి, నైపుణ్యాల వృద్ధికి, తమ గ్రామాల్లో గౌరవనీయ వ్యక్తులుగా మారడానికి శక్తినిచ్చే ప్లాట్‌ఫామ్‌కు అది వారిని చేరువ చేస్తుంది.

మార్పునకు కావలసిన ఉత్ప్రేరక పాత్రను పొలిటికోస్ వాలంటీర్లు పోషిస్తారు. రాబోయే తరాల పురోగతి, శ్రేయస్సు కోసం వారొక సమర్థ వారసత్వాన్ని కొనసాగిస్తారు.

## చేరిక, విషయబోధన

సమాజంలో సానుకూల మార్పును తేవాలనే ఆసక్తి ఉన్న వ్యక్తులెవరైనా పొలిటికోస్ లో వాలంటీర్‌గా చేరవచ్చు. విద్యార్థులు, నిరుద్యోగులు, ప్రైవేట్ ఉద్యోగులు, వృత్తి నిపుణులు, పదవీ విరమణ చేసిన ఉద్యోగులు ... ఇలా ఎవరయినా వాలంటీర్‌గా సేవలందించవచ్చు. విద్యార్హతలతో నిమిత్తం లేదు.

పొలిటికోస్ లో వాలంటీర్‌గా ప్రయాణం ప్రారంభించటం చాలా సులువు. మీరు పొలిటికోస్ వెబ్‌సైట్‌లో లేదా యాప్ లో మీ వివరాలు నమోదు చేసుకొని వాలంటీర్‌గా చేరొచ్చు. ఈ వేదికపై మీ నైపుణ్యాలను ప్రదర్శించవచ్చు.


రాయడంలో, సమావేశాలు, క్షేత్ర కార్యక్రమాల నిర్వహణలో నైపుణ్యముంటే లేదా మీ సంఘానికి సేవ చేయాలనే బలమైన తపనతో ఉంటే చాలు, పొలిటికోస్ వాలంటీర్‌గా చేరడం ద్వారా... ప్రజల జీవితాలలో మార్పు తెచ్చే ఒక మహోద్యమంలో మీరు భాగమయినట్లే !

మీరు మీ నైపుణ్యాలను అందరి ప్రయోజనం కోసం అన్వయించగల వివిధ విభాగాలను (segments) గుర్తించడంలో పొలిటికోస్ మీకు మార్గనిర్దేశం చేస్తుంది. వార్తలు, వార్తా కథనాలు, మానవీయ ఆసక్తి కథనాలు ఎలా రాయాలో మీకు నేర్పిస్తుంది. వాటిని ఎలా ఎడిటింగ్ చేయాలో కూడా నేర్పిస్తుంది.

సామాజిక మార్పుకు దోహదపడే అవకాశాల కోసం పొలిటికోస్ మీతో కలిసి అన్వేషిస్తుంది. విభిన్న రకాల వ్యాపార అవకాశాలు మెరుగుపరచుకోవటం కోసం వివిధ సంస్థలతో కలిసి పనిచేయడానికి

అవకాశాలు వెతకడమే కాకుండా, మీ ప్రతిష్ఠను పెంచటంతో పాటు ఆదాయాన్ని అందించే సామాజిక కార్యక్రమాలు నిర్వహించడానికి మేము మార్గాలను కనుగొంటాము.





### పొలిటికోస్ లో వాలంటీర్ గా  మీ పాత్ర

పొలిటికోస్ వాలంటీర్ గా మీరు మీ సంఘంలోని కీలక సమస్యలను పరిష్కరించే ముఖ్యమైన బాధ్యతలను చేపడతారు.. ఇలాంటపుడే మీ నాయకత్వ నైపుణ్యాలు పదునెక్కుతాయి. ఈ నైపుణ్యాలు మెరుగుపరుచుకునే కొద్ది మీ ప్రాంతంలో మీరు ఓ దృష్టి కేంద్రంగా మారి సంఘం నుండి గౌరవాన్ని పొందవచ్చు. మెరుగైన ప్రపంచాన్ని సృష్టించేందుకు, మీ నిబద్ధతను పంచుకునే ఆసక్తి ఉన్న ఇతర వాలంటీర్లతో కూడా మీరు సంబంధంలో ఉండవచ్చు. మీరు చేసిన పనులు భవిష్యత్ తరాలకు ప్రయోజనం చేకూర్చి శాశ్వతమైన వారసత్వాన్ని కొనసాగిస్తాయి. మీరు చేసే ప్రతి పని మీకు ఆదాయాన్ని కూడా సమకూర్చుతుంది. మీర ఈరోజే పొలిటికోస్‌లో చేరండి. ప్రతి ఒక్కరి ఉజ్వల భవిష్యత్తును నిర్మించే మహోద్యమంలో మీరూ భాగమవ్వండి.

### పనుల మార్గదర్శకాలు, ఆదాయ  అవకాశాలు:

### పొలిటికోస్ వాలంటీర్ చేయాల్సిన పనులు

వాలంటీర్లు తమకున్న నైపుణ్యాలు, సమయం, ఆసక్తిని బట్టి కింద ఇచ్చిన పట్టికలో పనులను ఎంచుకోవచ్చు ఇందులో ఏదైనా ఒకటి లేదా ఎన్ని పనులనైనా ఒకరు. ఈ పట్టికలో వాలంటీర్లు చేసే అవకాశం ఉన్న వివిధ పనులు, వాటికి లభించగల ఆస్కారం ఉన్న గౌరవ వేతనం వివరాలు ఉన్నాయి.

| క్రమ సంఖ్య | వివరాలు | ఆదాయం /ఆదాయేతర | వివరణ |
|---|---|---|---|
| 1 | కంటెంట్ రైటింగ్ - వార్తలు | ఆదాయం | నిర్ణీత రుసుము |
| 2 | కంటెంట్ రైటింగ్- వార్తా కథనాలు | ఆదాయం | నిర్ణీత రుసుము |
| 3 | కంటెంట్ ఎడిటింగ్ | ఆదాయం | నిర్ణీత రుసుము |
| 4 | వినతి (పిటిషన్)ల  పరిష్కారంలో సహాయం | ఆదాయం | ప్రోత్సాహకం |
| 5 | ఫిర్యాదు (గ్రీవెన్స్ )లను పరిష్కరించడంలో సహాయం | ఆదాయం | ప్రోత్సాహకం |
| 6 | సంఘం స్థాయిలో సహకారం అందించటం (యాప్ డౌన్‌లోడ్, ఐ.ఎం.డబ్ల్యును ప్రాచుర్యం చేయడం) | ఆదాయం | నిర్ణీత రుసుము |
| 7 | సమాజహిత కార్యక్రమాల్లో పాలుపంచుకోవడం/ సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేయటం | ఆదాయేతర | పేరు ప్రతిష్ఠలు పెంపు |


| | | | |
|---|---|---|---|
| 8 | నిపుణులను గుర్తించి, వారి ఎంపికలో సహాయపడటం | ఆదాయం | ప్రోత్సాహకం |
| 9 | ప్రతిభ నిర్వహణ | ఆదాయం | ప్రోత్సాహకం |
| 10 | అత్యవసర పరిస్థితుల్లో సేవలు (వైద్య అత్యవసర సహాయం) | ఆదాయేతర | పేరు ప్రతిష్ఠలు పెంపు |
| 11 | కార్యక్రమాల నిర్వహణ, స్పాన్సర్డ్ బ్రాండ్ల ప్రచారం | ఆదాయం | కమిషన్ |
| 12 | కార్యక్రమాల నిర్వహణ & ఐఎండబ్ల్యు నిర్వహించే ప్రాయోజితం కాని కార్యక్రమాలు | ఆదాయం | నిర్ణీత రుసుము |
| 13 | కార్యక్రమాల నిర్వహణ కోసం స్పాన్సరర్లను తేవడం | ఆదాయం | కమిషన్ |
| 14 | పోల్స్, సర్వే, రేటింగ్ & ర్యాంకింగ్‌ల నిర్వహణ | ఆదాయం | ప్రతి శాంపిల్‌కు నిర్ణీత రుసుము |
| 15 | ఇంటర్వ్యూ, డిస్కషన్ రూమ్‌ల ద్వారా ఆన్ లైన్‌లో సలహాలు ఇవ్వడం | ఆదాయం | గౌరవ వేతనం |
| 16 | ఐఎండబ్ల్యు నిర్వహించే కార్యక్రమాల కోసం నిధుల సేకరణ | ఆదాయం | కమిషన్ |
| 17 | మార్కెట్ - గ్రామాలు/ మండలాలు/ జిల్లాలు/ నగరాలు | ఆదాయం | కమిషన్ |
| 18 | మార్కెట్ -సరఫరా | ఆదాయం | కమిషన్ |

**మార్పును తెచ్చే కార్యకలాపాల నిర్వహణలో భాగమవ్వండి.**

మీ సంఘ అవసరాలు తీర్చే నాయకుడవ్వండి!

**వార్తా రచన**

కథకుడు అవ్వండి, తాజా వార్తలను జీవితంలోకి ఆహ్వానించండి. మీ వాక్యాలు వీక్షకుల హృదయాలలో ప్రతిధ్వనించి, అవగాహనను కల్పిస్తాయి, మార్పుకు దోహదం చేస్తాయి. మీరు రాసే ప్రతి వార్తా కథనంతో శాశ్వత ముద్రను వేయటంతో పాటు నిర్ణీత రుసుమును పొందండి.



**వార్తా కథన రచన**

కథలు చెప్పడంలో లోతుగా మునిగిపోయి, హృదయాలను హత్తుకునే వార్తలను షేర్ చేయండి. మీ వాక్యాల ద్వారా, చర్యను ప్రేరేపించండి. సానుకూల మార్పు తరంగాలు సృష్టించండి. మీరిచ్చే ప్రతి ఆకర్షణీయమైన వార్తా కథనానికి నిర్ణీత రుసుమును పొందండి

**వార్తలు, కథనాలు  తీర్చిదిద్దడం**

ఆకర్షణీయమైన కథనాలు రూపొందించండి. మీలోని సృజనను  వెలికితీయండి. వాలంటీర్‌గా, వివిధ రకాల వార్తలు, రచనలు ఆకర్షణీయంగా, ప్రభావవంతంగా ఉండడానికి మీరు ఎడిటింగ్ చేయండి. అలా మీ అమూల్యమైన సేవలందించినందుకు నిర్ణీత రుసుమును పొందండి.

**వినతి(పిటిషన్)ల పరిష్కారానికి సహాయం**

న్యాయం కోసం ఉత్ప్రేరకంగా పని చేయండి. సర్కార్ నుంచి పౌరులు తమ అవసరాలు తీర్చుకునేలా నిర్దిష్టంగా వినతులు సమర్పించుకునేందుకు  పొలిటికోస్ వేదికను ఏర్పాటు చేస్తుంది. ఈ ప్రక్రియలో వాలంటీర్ల సహాయం అవసరమవుతుంది. అలా మీ ప్రయత్నాలు మీకు ప్రోత్సాహకాలను అందించటమే కాకుండా న్యాయం కోరుకునే వారిలో ఆశను కూడా కలిగిస్తాయి.

**ఫిర్యాదు (గ్రీవెన్స్) పరిష్కారానికి సహాయం**

ఫిర్యాదులను పరిష్కరించి, మార్పుకు దోహదపడండి. ఫిర్యాదుల పరిష్కారం కోసం మీరు చేసే ప్రయత్నం ఇబ్బందుల్లో ఉన్న వ్యక్తులకు ఉపశమనం, మద్దతు అందిస్తుంది. మానవత్వంపై విశ్వాసం పునరుద్ధరించి, వారి ముఖాల్లో చిరునవ్వులను తేవడంతో పాటు మీరు ప్రోత్సాహకాలు కూడా పొందండి.

**సంఘం స్థాయిలో సహకారం**

పొలిటికోస్ కు ప్రచారం కల్పించి యాప్ ను డౌన్‌లోడ్ చేయించే బాధ్యత తీసుకోండి ! సంఘం స్థాయి పనులు చేయడం, కార్యక్రమాల నిర్వహణ ద్వారా, మీరు పొలిటికోస్ పట్ల అవగాహన కల్పించి వీక్షకులను ఆకట్టుకోవాలి. మీ అంకితభావానికి మీ సంఘం ప్రశంసలతో పాటు నిర్ణీత రుసుము కూడా పొందుతారు.

**సమాజహిత కార్యక్రమాల్లో పాలుపంచుకోవడం**

పెద్దగా ఆదాయాన్ని ఆశించకుండా మార్పుకు చోదకంగా ఉండండి! సమాజహితం కోసం మీ సమయం, నైపుణ్యాలు అందించండి. మీ నిస్వార్థ సేవ ద్వారా, మీరు సానుకూల ప్రతిష్ఠ సృష్టించండి. తద్వారా మీరు ఇతరులను ఈ ఉద్యమంలో చేరడానికి ప్రేరేపించిన వారవుతారు.

**నిపుణుల గుర్తింపు - ఎంపిక**

టాలెంట్ నిర్వహణలో కీలక పాత్ర పోషించండి! ఒక సహాయకుడిగా మీరు నిపుణులను గుర్తించి పొలిటికోస్ కమ్యూనిటీలో చేర్పించండి. మీ ప్రయత్నాలకు ప్రోత్సాహకాలు, ఇతరుల ఎదుగుదలను చూసే ఆనందం మీకు ప్రతిఫలంగా  లభిస్తుంది.

**టాలెంట్ నిర్వహణ**

మనలో నిక్షిప్తమైన అద్భుత సామర్థ్యాన్ని ఆవిష్కరించండి! నిపుణులు పూర్తి సామర్థ్యంతో పని చేయాడానికి మార్గదర్శకత్వం చేస్తూ..., నైపుణ్యాల నిర్వహణలో ముఖ్య పాత్రను పోషించండి. ప్రోత్సాహకాల ద్వారా మీ నైపుణ్యానికి గుర్తింపు లభిస్తుంది.

**అత్యవసర పరిస్థితుల్లో సేవలు**

సంక్షోభ సమయాల్లో ఆశా కిరణంగా ఉండండి! అత్యవసర పరిస్థితుల్లో వైద్య, ఇతర సేవలందించేందుకు ఒక వాలంటీర్‌గా చూపే సంసిద్ధత గణనీయమైన ప్రభావాన్ని చూపుతుంది. మీ అమూల్యమైన సేవలను అందరు ప్రశంసిస్తారు

**కమ్యూనికేషన్ ఛానెల్‌లు / సమాచారాన్ని ఇచ్చి పుచ్చుకునే పద్ధతులు**

వాలంటీర్లు తమ రోజువారీ కార్యకలాపాలలో భాగంగా యాజమాన్యంతో, డెస్క్‌తో సమాచారాన్ని ఇచ్చి పుచ్చుకోవడానికి పొలిటికోస్ యాప్ ని మాత్రమే ఉపయోగించాలి. వార్తలు, సోర్స్ మెటీరియల్ సేకరణ, సాధారణ ప్రజానీకంతో, స్థానిక అధికారులతో మాట్లాడటానికి వారు ఏ ఇతర కమ్యూనికేషన్ పద్ధతులనైనా ఉపయోగించుకోవచ్చు.

**పనులు కేటాయింపు**

వాలంటీర్లకు పనులు నియమిత సిబ్బంది ఎప్పటికప్పుడు యాప్ ద్వారా కేటాయిస్తారు. వాలంటీర్లకు కేటాయించే పనులు వారి నైపుణ్యాన్ని, ఆసక్తిని బట్టి వేరు వేరుగా ఉంటాయి. ఒకే పనిని చాలా మంది వాలంటీర్లకు ఇవ్వవచ్చు, ఒకే వాలంటీర్‌కు చాలా పనులు ఇవ్వవచ్చు.

**నివేదన, అభిప్రాయం (ఫీడ్‌బ్యాక్)**

ప్రతి వాలంటీరు పొలిటికోస్ కోఆర్డినేటర్‌కు నివేదించాలి. వారికి కేటాయించిన పనులు, అమలు చేస్తున్న కార్యకలాపాలను బట్టి కొన్ని సందర్భాల్లో వాలంటీరు ఒకటి కంటే ఎక్కువ కోఆర్డినేటర్‌లకు నివేదించాల్సి ఉంటుంది. పొలిటికోస్ వినియోగదారుల అభిప్రాయాలను (ఫీడ్‌బ్యాక్) పారదర్శక పద్ధతి లో సేకరించాల్సి ఉంటుంది. ఉదాహరణకు పొలిటికోస్ యాప్‌లో కనిపించే ప్రతి కథనానికి వినియోగదారులు రేటింగ్ ఇవ్వవచ్చు. అదే విధంగా వాలంటీర్ల పనితీరును మూల్యాంకనం చేయడానికి వారు పరిష్కరించిన ఫిర్యాదులు/వినతుల సంఖ్య, నిర్వహించిన కార్యక్రమాల సంఖ్య, పని నాణ్యతను పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుంది.



## శిక్షణ - వనరులు

వాలంటీర్లను తీసుకున్న వెంటనే వారికి అవగాహన కల్పించాలి. పని స్వభావం, ప్రక్రియలో ఉన్న క్లిష్టతను సవివరంగా తెలపాలి. కొత్త అవకాశాలను వెతకడంలో కూడ శిక్షణ ఇవ్వాలి. అత్యుత్తమ ఫలితాల సాధనకు వారికి అందుబాటులో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉంచటమే కాక ఉపయోగించడంలో శిక్షణ ఇవ్వాలి. వాలంటీర్‌కు కేటాయించిన సమన్వయకర్త (కోఆర్డినేటర్) అన్ని అంశాలలో పొలిటికోస్ నుండి సింగిల్ పాయింట్ కాంటాక్ట్‌గా వ్యవహరిస్తారు. వనరులకు సంబంధించిన సమాచారాన్ని సమన్వయకర్త వారికి అందిస్తారు.

## సంఘంతో మమేకం

సంఘ సభ్యుల జ్ఞానోదయం, సాధికారత ద్వారా సమాజ అభివృద్ధి అనేది పొలిటికోస్ ప్రాథమిక లక్ష్యం. ఒక వాలంటీర్ తన వ్యాపారం గురించి అన్ని స్థాయిలలో తన రోజువారీ వ్యవహారాలలో తప్పనిసరిగా సంఘంతో నిమగ్నమై ఉండాలి. వాలంటీర్ వార్తలను పొందడంలో మాత్రమే కాకుండా, తన కార్యక్రమాలు విజయవంతం చేయటానికి సంఘ సభ్యులతో మాట్లాడుతూ వుండాలి. సంఘం కార్యక్రమాలు, కార్యకాలాపాల నిర్వహణలో వాలంటీర్ పాత్ర కీలకం.




PEOPLE CENTER

Smart Institute
Internet media world

Politikos
Media++ *For the people*

Plot No.42 (D No. 8-2-269/S/42) Sagar Society,
Road No. 2, Banjara Hills, Hyderabad - 500034, TS
contact@politikos.in, www.politikos.in

FOLLOW US ON :